

కవర్ స్టోరీ

క్యాన్సర్ ఒంటికన్ను రాక్షసేం కాదు.
దాని పరిమితులు దానికున్నాయ్.
దాని బలహీనతలు దానికున్నాయ్.
ప్రేమను చిదిమేయడం రాదు.
ఆశను ఆర్పేయడం చేతకాదు.
ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీయలేదు.
ధైర్యం నోరు నొక్కే సాహసం
కూడా చేయలేదు.
అంతేనా..

# క్యాన్సర్‌కు.. ఒక ఆన్సర్!

ఆ విలనిజంలోనూ కొంత హ్యూమనిజం ఉంది. క్యాన్సర్‌తో పోరాటం మనిషికి బతుకు మీద మమకారాన్ని కలిగిస్తుంది. గెలవాలనే కోరికను రగిలిస్తుంది. పోరాటస్ఫూర్తిని నింపుతుంది. సర్జరీలను తట్టుకునే శక్తిని, కీమోను భరించే ఓపికను, రేడియేషన్ థెరపీని అంగీకరించే సహనాన్ని ప్రసాదిస్తుంది. ఏటా ప్రతి లక్షమందిలో వంద కొత్త కేసులు బయటపడుతున్నాయి. ప్రతి తొమ్మిదిమందిలో ఒకరు తమ జీవితంలోని ఏదో ఓ సమయంలో క్యాన్సర్ బారినపడే ప్రమాదం ఉంది. యుద్ధానికి అవసరమైనట్టే క్యాన్సర్ నియంత్రణకూ పక్కా వ్యూహం కావాలి. అదెలా అన్నది చెబుతున్నారు రోబోటిక్ సర్జన్ **డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి** తన 'లివ్ ఫర్ ఎ లెగసీ'లో. ఆ ఆంగ్ల పుస్తక సంక్షిప్త సారం..

